




అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -150 బుధవారం 27 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## ఎన్నికల తేదీని బీజేపీయే నిర్ణయిస్తుంది

**మరో 40 ఏండ్లపాటు ఎన్డీఏనే అధికారంలో ఉంటుందని అమిత్‌షా ఎలా తెలుసు**

**ఓటు వేసే హక్కును కోల్పోతే, రాజ్యాంగాన్ని రక్షించుకోలేం : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

పాట్నా: **ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):** గతంలో జరిగిన ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వాటి తేదీని ఎన్నికల కమిషన్ (ఈసీఐ)కు బదులు బీజేపీనే నిర్ణయిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ఓట్ల చోరీకి జరుగుతున్న యత్నాలపై ప్రధాని మోడీ, మిగతాది 2లో...



## వాన్ పిక్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ..

**పిటిషన్ ను కొట్టివేసిన కోర్టు**




అమరావతి **ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):** ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ వాన్ పిక్ కు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఆ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేసింది. ఈ మేరకు జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో వాన్ పిక్ ప్రాజెక్టు పేరు కూడా ఉంది. దీనిపై వాన్ పిక్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. మిగతాది 2లో...

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలు.. ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ విడుదల




- ఈ నెల 28న పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితా విడుదల
- 29న జిల్లా స్థాయి, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో ఈసీ సమావేశం
- సెప్టెంబర్ 2న తుది జాబితా విడుదల

2లో.

## అమల్లోకి టారిఫ్‌లు

- భారత పరిశ్రమలకు గడ్డుకాలమే
- యూఎస్‌తో చర్చల్లో మోదీ విఫలం
- తీవ్ర ఆందోళనలో ఎగుమతిదారులు




2లో.

## పాఠకులకు శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు

**సెలవు**

వినాయక చవితి సందర్భంగా నేడు పత్రిక కార్యాలయానికి సెలవు గురువారం సంచిక వెలువడదు

పునర్దర్శనం శుక్రవారం



## ఫైర్ సేఫ్టీ స్కామ్: ఐపీఎస్ సంజయ్‌కు 14 రోజుల రిమాండ్

**అవినీతి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఐపీఎస్ సంజయ్ లొంగుబాటు**

**సెప్టెంబర్ 8 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు**

**విజయవాడ జైలుకు తరలించిన పోలీసులు**



2లో.

## రైతులు,ప్రజలకు రుణాల విషయంలో తీరు మార్చుకోవాలి




**మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి**

**ప్రజలను నియంత్రించేలా బ్యాంక్ పాలసీలు ఉండరాదు**

**స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీట్‌లో సీఎం చంద్రబాబు**

అమరావతి, **ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):** రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశం పైనా చర్చించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. మిగతాది 2లో...

## క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..

- ఇక మనమే గ్లోబల్ హబ్: ప్రధాని మోదీ
- అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తికి శ్రీకారం

ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమతుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈవీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం. 2లో...



## మహా గణపతి.. నమో నమః

**నేడు వినాయక చవితి**

**వాడవాడలా కొలువుదీరేందుకు సిద్ధమైన గణనాథులు ఏర్పాట్లలో బిజీ బిజీ**

6లో.



## తీర్పుల వెల్లడిలో జాప్యం చేస్తే నమ్మకం పోతుంది

**న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని : సుప్రీంకోర్టువ్యాఖ్య**

**మూడు నెలల్లో తీర్పు ఇవ్వకపోతే సీజే దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశం**

**అప్పటికీ ఆలస్యమైతే కేసును మరో బెంచ్‌కు బదిలీ చేయాలని సూచన**



2లో.

## ఫైర్ సేఫ్టీ స్కామ్: ఐపీఎస్ సంజయ్‌కు
# 14 రోజుల రిమాండ్

**అమరావతి, ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):**
ఫైర్ సేఫ్టీ పరికరాల కొనుగోళ్లలో అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ విజయవాడలోని ఏసీబీ కోర్టులో ఈరోజు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఆయన కోర్టు ముందు హాజరుకాగా, ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సెప్టెంబర్ 8 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాల అనంతరం ఏసీబీ అధికారులు సంజయ్‌ను విజయవాడ జైలుకు తరలించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంజయ్ సీఐడీ చీఫ్‌గా పనిచేసినప్పుడు ఈ అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అవగాహన కల్పించే కార్యక్రమాల కోసం ఫైర్ సేఫ్టీ పరికరాలు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో, ప్రైవేటు సంస్థలతో కుమ్మక్కై రూ.1.19 కోట్ల మేర అవినీతికి పాల్పడ్డారని ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సంజయ్ తొలుత ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు.ఈ ఏడాది జనవరి 30న హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అయితే, హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేయగా, సర్వోన్నత న్యాయస్థానం వాటిని కొట్టివేసింది. మూడు వారాల్లోగా కోర్టులో లొంగిపోవాలని, ఆ తర్వాతే సాధారణ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఐపీఎస్ సంజయ్ ఇవాళ ఏసీబీ కోర్టులో లొంగిపోయారు.

## వాన్ పిక్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ..

**(మొదటి పేజీ తరువాయి)**
సీబీఐ ఛార్జ్ షీట్ నుంచి తమ ప్రాజెక్టు పేరును తొలగించాలని పిటిషన్ దాఖలు చేసింది. 2022 జులైలో ఈ పిటిషన్ ను హైకోర్టు అనుమతిస్తూ సీబీఐకి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుపై సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. వాన్ పిక్ పిటిషన్ ను మరోసారి పరిశీలించాలంటూ హైకోర్టుకు సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. ఈ సూచనల మేరకు తాజాగా మంగళవారం సదరు పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. వాన్ పిక్ అభ్యర్థనను తోసిపుచ్చుతూ పిటిషన్ ను కొట్టివేసింది.

## తీర్పుల వెల్లడిలో జాప్యం చేస్తే
# నమ్మకం పోతుంది

దేశంలోని పలు హైకోర్టులు తీర్పులు వెలువరించడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. విచారణ ముగిసి, తీర్పును రిజర్వ్ చేసిన తర్వాత నెలలు, సంవత్సరాల తరబడి వెలువరించకపోవడం న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ జాప్యాన్ని నివారించేందుకు అత్యున్నత న్యాయస్థానం కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది.జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై ఏదైనా కేసులో తీర్పును రిజర్వ్ చేసిన మూడు నెలల్లోగా వెలువరించాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఆ గడువులోగా తీర్పు రాకపోతే, సంబంధిత హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఆ విషయాన్ని చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించింది. అప్పుడు చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని, సంబంధిత బెంచ్‌ను రెండు వారాల్లోగా తీర్పు ఇవ్వాలని కోరాలని సూచించింది. ఆ గడువులోగా కూడా తీర్పు రాకపోతే, ఆ కేసును విచారణ కోసం మరో బెంచ్‌కు బదిలీ చేయాలని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.అలహాబాద్ హైకోర్టులో 2008 నాటి ఒక క్రిమినల్ అప్పీల్‌కు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో విచారణ ముగిసి ఏడాది కావస్తున్నా తీర్పు వెలువడకపోవడం "తీవ్ర దిగ్భ్రాంతికరం, ఆశ్చర్యకరం" అని ధర్మాసనం పేర్కొంది. చాలా హైకోర్టులలో తీర్పుల జాప్యంపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలకు సరైన యంత్రాంగం లేకపోవడం కూడా సమస్యను తీవ్రతరం చేస్తోందని అభిప్రాయపడింది.ప్రతి నెలా రిజర్వ్‌లో ఉండి, తీర్పు వెలువడని కేసుల జాబితాను రిజిస్ట్రార్ జనరల్స్ తప్పనిసరిగా చీఫ్ జస్టిస్‌కు అందించాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. తమ తీర్పు ప్రతిని దేశంలోని అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్‌కు పంపి, ఈ ఆదేశాలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

### తెలంగాణ పంచాయతీ ఎన్నికలు..
## ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ విడుదల

**ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) విడుదల చేసింది. సెప్టెంబర్ 30వ తేదీలోగా తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది.పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఎస్ఈసీ తెలిపింది. ఈ నెల 29న జిల్లా స్థాయిలో, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించనుంది. ఓటరు జాబితాపై ఈ నెల 28 నుంచి 30 వరకు అభ్యంతరాలను స్వీకరించి, సెప్టెంబర్ 2న తుది జాబితాను విడుదల చేస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

# అమల్లోకి టారిఫ్‌లు

న్యూఢిల్లీ : భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం టారిఫ్‌లు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు అమల్లో ఉండగా.. ఆగస్టు 27 నుంచి మరో 25 శాతం అదనపు సుంకాలను మోపింది. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి అదనంగా 25 శాతం టారిఫ్‌లు విధిస్తూ.. ఆగస్టు 6న ఈ ఎగ్జిక్యూటీవ్ ఆర్డర్ 14329పై ట్రంప్ సంతకం చేశారు. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ విడుదల చేసిన నోటీసుల్లో వెల్లడించింది. అమెరికా చర్యలు, అధిక సుంకాలను ఎదుర్కోవడంలో మోడీ సర్కార్ తీవ్ర విఫలమైనట్లు స్పష్టమవుతోంది. ట్రంప్ తొలుత విధించిన 25 శాతం సుంకాలే భారీగా ఉండగా.. మరో 25 శాతం పెంచడంతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. అధిక సుంకాలతో టెక్స్‌టైల్స్, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, తోలు వంటి రంగాలు తీవ్రంగా ప్రభావితం కానున్నాయి. అధిక సుంకాల నుంచి ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, పెట్రోలియం వంటి రంగాలు మినహాయించబడ్డాయి. అధిక టారిఫ్‌ల వల్ల జీడీపీపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఇది ఉద్యోగాల కల్పనను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని.. ముఖ్యంగా ఎగుమతి హబ్‌లలోఉద్యోగ రేట్ తీవ్రంగా తగ్గనుందని విశ్లేషిస్తున్నారు. టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, సీఫుడ్ వంటి రంగాల్లో భారత ఎగుమతులు 20-30 శాతం తగ్గొచ్చని నిపుణులు, ఏజెన్సీలు అంచనా వేశాయి. ఈ పరిణామాలు కార్పొరేట్ ఆదాయాలు, బ్యాంకులు, ఐటి కంపెనీలపై ఒత్తిడి పెంచనున్నాయి. ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడంతో విత్త లోటు పెరగనుంది.
భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)లకు శరఘాతంగా మారనున్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఈఓ) ఇటీవల పేర్కొంది. యుఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఎంఎస్ఎంఈలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారిఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదని ఆ వర్గాల్లో కలవరం నెలకొంది. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. యూఎస్ సుంకాలు సుమారు 47.6 బిలియన్ డాలర్ల విలువైన భారత ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్ఎంఈలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.


# క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..




ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. "గతంలో ఈవీలకు అత్యంత కీలకమైన బ్యాటరీలను మనం పూర్తిగా దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. మూడు ప్రముఖ జపాన్ కంపెనీలు కలిసి భారత్‌లోనే బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రోడ్‌లను తయారు చేస్తున్నాయి. ఇది మన దేశ హైబ్రిడ్ వాహనాల మార్కెట్‌కు కొత్త ఊపునిస్తుంది" అని ఆయన వివరించారు.భారత్-జపాన్ మధ్య బంధం కేవలం వ్యాపారానికే పరిమితం కాదని, చారిత్రక, సాంస్కృతిక మూలాలున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "సుజుకి వంటి జపాన్ కంపెనీలు ఇక్కడ కార్లను తయారు చేసి, తిరిగి జపాన్‌కే ఎగుమతి చేస్తున్నాయి. ఇదే మన రెండు దేశాల సంబంధాల బలానికి నిదర్శనం. మారుతి సుజుకితో మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ వేగంతో దూసుకెళుతోంది" అని మోదీ వ్యాఖ్యానించారు.గత దశాబ్దంలో తమ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. "వ్యాపార అనుకూల వాతావరణం, లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో పెట్టుబడులకు అనువైన మార్గాలను సృష్టించాం. ఫలితంగా పదేళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 500 శాతం పెరిగింది" అని అన్నారు.భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, "మేం ఇక్కడితో ఆగిపోం. ఇకపై సెమీకండక్టర్ల తయారీపై దృష్టి పెడతాం. త్వరలో ఆరు ప్లాంట్లు సిద్ధం కాబోతున్నాయి. అదేవిధంగా కీలక ఖనిజాల కోసం 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ప్రారంభించాం" అని ప్రధాని వెల్లడించారు. అభివృద్ధి అనుకూల విధానాల రూపకల్పనలో రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## మారుతున్న కాలానుగుణంగా
# బ్యాంకర్లు మారాలి






**(మొదటి పేజీ తరువాయి)** జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించ కూడదన్నారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు. ఎస్ఎల్ బీసీ సమావేశాలు.. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు. రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ఇండికేటర్లు కూడా రోటీన్‌గా మారుతున్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వ్యాఖ్యానించారు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నట్లు- తెలిపారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానన్నారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సిఎస్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తేదీని బీజేపీయే నిర్ణయిస్తుంది

**(మొదటి పేజీ తరువాయి)**
కేంద్ర మంత్రి అమిత్ షా ఎందుకు ఒక్కమాట కూడా మాట్లాడట్లేదని ప్రశ్నించారు. 'ఓటరు అధికార యాత్ర'లో భాగంగా బీహార్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం మరో 40 ఏండ్లపాటు అధికారంలో ఉంటుందని అమిత్‌షా అన్నారని.. ఆ విషయం ఆయనకు ఎలా తెలుసని రాహుల్ ప్రశ్నించారు. ఈ విధంగా ఓట్ల చోరీకి పాల్పడితే ఎన్నేళ్లైనా అధికారంలో ఉండొచ్చని ఎద్దేవా చేశారు. కొన్నేండ్ల క్రితం గుజరాత్ ఎన్నికల్లో మొదలైన ఈ ఓట్ల చోరీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వరకు వచ్చిందని అన్నారు. ప్రతి రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కచ్చితంగా ఎన్నికల తేదీలను మారుస్తారని ఆరోపించారు. వీటిని ఎవరూ ప్రశ్నించకుండా, ఎన్ని అక్రమాలు జరిగినప్పటికీ ఎన్నికల కమిషన్‌పై కేసు నమోదు చేయకుండా చట్టం తీసుకొచ్చారని అన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, మణిపూర్ వంటి రాష్ట్రాల్లో ఎక్కడెక్కడ కొత్త ఓటర్లు వచ్చారో అక్కడ బీజేపీ విజయం సాధించిందని అన్నారు. ఎన్నికల కమిషన్ అధికారులు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హెచ్చరించారు. ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై ఎప్పటికైనా కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. బీహార్ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ఇండియా కూటమి ఎంత దూరమైనా వెళ్తుందన్నారు. ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించలేదు..అది రాజ్యాంగ విలువలకు వ్యతిరేకమని అన్నారు. ఇప్పుడు మనం ఓటు హక్కును కోల్పోతే..రాజ్యాంగాన్ని ఎన్నటికీ రక్షించుకోలేమని తెలిపారు. " నేను అబద్ధం చెప్పడం లేదు. నా వద్ద నిజాలు ఉన్నప్పుడు మాత్రమే మాట్లాడుతాను. ఈ ఓట్‌చోరీపై ఒక్క బీజేపీ నాయకుడు కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ప్రధాని మోడీ, అమిత్ షా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దొంగ ఎప్పుడూ నిశబ్ధంగానే ఉంటాడు ఎందుకంటే దొంగతనం చేశానని అతడికి తెలుసు. రాజ్యాంగం లేకపోతే కనీసం రైతులు కూడా ఏం చేయలేరు. ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ త్రివర్ణ పతాకం ముందు సెల్యూట్ చేసేది కాదు. ఇప్పుడు చేస్తోంది కానీ, లోపల మాత్రం చాలా ఇబ్బందిగా ఫీల్ అవుతోంది" అని రాహుల్ అన్నారు.




రాహుల్ పోరాటానికి బాసటగా సీఎం రేవంత్‌రెడ్డి..ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా.. బీహార్‌లో మంగళవారం జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో రేవంత్ రెడ్డి , ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), పొన్నం ప్రభాకర్ తదితరులు బీహార్‌లోని సుపాల్‌లో యాత్రలో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ,ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులు వాహనంపై ఓటర్లకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ప్రయాణమార్గంలో ప్రజలకు స్వాగతం పలుకుతూ చేతులు ఊపారు.

## విద్యార్థుల భవితవ్యానికి మార్గదర్శంకా బోధన ఉండాలి.

**మండల విద్యాశాఖ అధికారి ఎం.చంద్రమౌళి.**



**వేలేరు/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):**వేలేరు విధ్యార్థుల భవితవ్యానికి మార్గదర్శకంగా బోధన ఉండాలని వేలేరు మండలవిద్యాశాఖఅధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి అన్నారు. మంగళవారం వేలేరు. మండలకేంద్రంలోని మానవవనరుల విద్యాకేంద్రంలో ఈమేళాను నిర్వహించారు. ఈసంధర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఉపాధ్యాయులు టీచింగ్, లర్నింగ్, మెటీరియల్ మేళా (టి.ఎల్.ఎమ్) ఉపాధ్యాయులు తమబోధనలను విద్యార్థులు తమరోజువారిగా ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తోడ్పాటునందించే కృత్యాదారులతో వారిభవితవ్యానికి మార్గదర్శంగా బోధన ఉండాలని అన్నారు. ఈమెళాకు మండలంలోని వివిధపాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని వివిధ సబ్జెక్టులలో తయారు చేసిన కృత్యాలను ప్రదర్శించగా అందులోనుండి ప్రతిభావంతంగా ఉన్న 10 కృత్యాలను జిల్లాస్థాయి మేళాకు ఎంపికచేశారు. కార్యక్రమంలో ఎంఇఒ చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, శ్రీదేవి వివిధపాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీగట్టుమల్లికార్జునస్వామి ఆలయ హుండీ లెక్కింపు



**వేలేరు/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి ఆలయ హుండీ లెక్కింపును మంగళవారం వరంగల్ డివిజినల్ దేవాదాయ, ధర్మాదాయశాఖ పరిశీలకులు అనీల్ ఆధ్వర్యంలో 10, 06, 2025, నుండి 26, 08, 2025 వరకు భక్తులు ఆలయాన్ని సందర్శించి మొక్కులరూపంలో వివిధ అర్జిత సేవల ద్వారా వచ్చిన ఆదాయం టికెట్ల ద్వారా 1,75,467, రూపాయలు హుండీ లెక్కింపుద్వారా 73,163, రూపాయలు రాగా ఈమొత్తం 75 రోజులకుగాను రూ.2,48,630 వచ్చాయని ఆలయ కార్యనిర్వాహకుడు అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. ఈగట్టమల్లికార్జునస్వామి దేవాలయానికి రోజురోజుగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు సమర్పించుకోవడం జరుగుతోందని తెలిపారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరకాస్తులు ఆహ్వానం.

**ఎంఇఒ ఎం చంద్రమౌళి**



**వేలేరు/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):** వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్టు వద్దతిలో భర్తీ చేయుటకు దరకాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండ జిల్లా వేలేరు మండల ఎంఇఒ మొగిలిచెర్ల చంద్రమౌళి ఒకప్రకటన లోతెలిపారు. ఈసంధర్భంగా ఎంఇఒ చంద్రమౌళి మాట్లాడుతూ గొల్ల కిష్టంపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంటు కుక్ పోస్టుకు 10వతరగతి చదివి 18 నుండి45సంవత్సరాల వయసుకలిగిన వేలేరు మండల మహిళలు అర్హులు.ఈనెల 30,08,2025 సాయంత్రం 4,00,గంటలలోపు వేలేరు మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రం(ఎంఇఒ) కార్యాలయం యందు దరఖాస్తులు సమర్పించాలని పూర్తి వివరాలకు 9703963927 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

## స్కూల్ బ్యాగులు నోటు పుస్తకాలు అందించిన ఎస్సై రామారావు



**వైరా/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):** వైరా మండలం, పుణ్యపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సిరిపురం గ్రామ నివాసి సోషల్ వర్కర్, లతీఫ్ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులకు,స్కూల్ బ్యాగులు నోటు పుస్తకాలు మరియు పెన్నులుపంపిణీ చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పుష్పాలరామారావు మంగళవారం మాట్లాడుతూ విద్యార్థులకు అందజేసినారువిద్యార్థులనుఉద్దేశించి లతీఫ్ సేవా కార్యక్రమాలను వక్తలు ప్రశంసించారు అనంతరం బ్యాగులు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ అనంతరం వైరా ఎస్సై పుష్పాల రామారావు ,కి. శాలువాతో ఘనంగా సన్మానించినారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , బి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు ఎన్ .శ్యామల . షేక్ .నజీర్ , అమ్మ కమిటీ చైర్మన్ ఒకదాని నాగమణి గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావు గ్రామ పెద్దలు ,మాజీ సర్పంచ్ మొరంపూడి మోహన్ రావు .బట్టు .రామకృష్ణ. గాలం వెంకటకృష్ణ, ఒట్టికూటి సైదులు తదితరులు పాల్గొన్నారు .



## మట్టి విగ్రహాలతో పర్యావరణం కాపాడుదాం

**సత్తుపల్లి డివిజన్ అటవీ శాఖ అధికారి వాడపల్లి మంజుల**



**సత్తుపల్లి/ఆగస్టు26(జర్నలిస్టు వార్త):**
వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాల వినియోగంతో పర్యావరణాన్ని కాపాడదామని సత్తుపల్లి డివిజన్ అటవీ శాఖ అధికారి వాడపల్లి మంజుల అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానికులకు మట్టి విగ్రహాలతో పాటు మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని ఇంటింటా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని ఆమె కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటిన కూడా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములైనట్లే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

## మాకు త్రాగునీరు ఇప్పించండి సార్ అంటూ వేడుకుంటున్న ప్రజలు



**వేంసూరు/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):**
వేంసూరు మండలం లచ్చన్న గూడెం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో గత రెండు రోజులుగా తాకు నీటి కొరత తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రమ్ములతో నీటిని అరా కొర పోస్తున్నారు. అయినా గాని అందరికీ త్రాగునీరు అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి నీ అడుగుదామంటే ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది అని అంటున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కాలనీవాసులు మండలాధికారులను వేడుకుంటున్నారు. మా సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఉందని వాపోతున్నారు. దయచేసి మాకు త్వరగా త్రాగునీటి వసతి కల్పించవలసిందిగా వేడుకుంటున్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**రాయపర్తి/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన జలగం బచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం బాధిత కుటుంబాన్ని బి ఆర్ ఎస్ నాయకులు పరామర్శించారు.అనంతరం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ నాయకులు జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్,మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఉల్లెంగుల సుధాకర్,గజేందర్ రెడ్డి, గడ్డం నర్సయ్య, గడ్డం సమ్మయ్య, ఎండీ రంజాన్, మరిపట్ల నర్సయ్య, గడ్డం సునీల్, బొంద్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి




**రాయపర్తి/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):**భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించాలంటే మట్టి గణపతులను పూజించాలి




**రాయపర్తి/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):** పర్యావరణాన్ని రక్షించాలంటే మట్టి గణపతులను పూజించాలని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగంధుల సంతోష్ అన్నారు. మంగళవారం బ్లూమిగ్ బడ్స్ పాఠశాల లోని విద్యార్దులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి నుంచి తీసిన మట్టిని మళ్లీ ప్రకృతిలోనే కలిపేటట్లుగా మట్టి వినాయకులను తయారుచేసి పూజించాలని అన్నారు.సహజసిద్ధమైన రంగులనే వాడాలని, నీరు కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి కి ఉండాలని అన్నారు.,కృత్రిమ రంగుల వినాయక విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా విషపూరితమైన రసాయనిక పదార్థాలు కలిసి చెరువులోని సకల జీవరాసులు మరియు పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజు,సునీల్,చైతన్య,సుమలత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి**



**రాయపర్తి/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లెగ రాంమోహన్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించాలని కోరారు. రైతులకు ఇబ్బందింగా మారిన సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరా ను అప్గ్రేడ్ చేయాలన్నారు. గ్రామాల్లో సి సి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి గ్రామాల్లో తాగునీటి సమస్య తొలగించాలి అన్ని గ్రామాల్లో మురుగుకాలువల నిర్మాణం చేపట్టి పారిశుధ్యం పై స్థానిక సిబ్బంది శ్రద్ద వహించాలి. ప్రతి గ్రామానికి ప్రజా రవాణా వ్యవస్థ ను మెరుగుపరిచే దిశగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్, జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్లకొండ రవి,యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్,మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల అనిల్,మందపురి రాజు, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు,మునావత్ బద్రు నాయక్, యువమోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్,ఎస్సీ మొర్చా మండల అధ్యక్షులు గారె అశోక్,బిజెపి మండల నాయకులు మెరుగు శీను,బండారి దినేష్,సోడియ సురేష్,మునావత్ సంతోష్,నేతావత్ నరేష్, యువ మోర్చా నాయకులు రాసాల రాకేష్,జక్కుల సందీప్,సంతోష్ ,భాస్కర్,సిద్దు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

**- ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి.**

**- మండపాల నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు పాటించాలి.**

**హుజురాబాద్/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):**సకల విఘ్నాలను తొలగించే ఆదిదేవుని పండుగ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శు భాకాంక్షలు తెలియజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు సుఖ,సంతోషాలతో, పాడిపంటలతో,ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండపాలు నిర్వహించే నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాన్ని జరుపుకోవాలని కోరారు.ప్రభుత్వం ఈ సారి వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందజేస్తుందని తెలిపారు.



# గణనాథుని ఆకారం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం.

## విశ్వశాంతి లో విఘ్నేశ్వరుని వేడుకలు










**సత్తుపల్లి/ఆగస్టు 26(జర్నలిస్ట్ వార్త):** స్థానిక విశ్వశాంతి ప్లే స్కూల్లో మంగళవారం శివ, పార్వతుల తనయుడు విఘ్నేశ్వరుని జన్మదిన వేడుకలు నిర్వహించారు.చిన్నారులు తయారుచేసిన మట్టి గణపతి విగ్రహాలను పుష్పాలతో అలంకరించి పూజించారు. గణనాధుని పాటలకు నృత్యాలు చేశారు.విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఏనుగు ఆకారంలో గల విఘ్నేశ్వరుని తలభాగంలోని ఒక్కొ అవయవం విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయక అంశంగా తీసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. తల భాగములోని చిన్న కళ్ళు ఏకాగ్రతతో, సూక్ష్మ దృష్టితో విషయ పరిశీలన జరగాలని ,దృఢంగా ఉండాలని తొండము,వెడల్పైన చెవులు శ్రద్ధగా వినాలని,చిన్న సైజులో ఉండే నోరు తక్కువగా మాట్లాడాలని...ఇలా ఒక్కో అవయవం ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుందని, అది విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద వారికి సేవ చేయడంలోనే అసలైన సంతృప్తి



**రాయపర్తి/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):**పేద వారికి సేవ చేయడంలోనే అసలైన సంతృప్తి లభిస్తుందని బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల సమైక్య భవనంలో సుమారు 50 మంది సిఏ లకు,రైతు వేదిక ఆవరణంలో 80 మంది అంగన్వాడి టీచర్లకు సుమారు 50 మంది సీఏ లకు బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి ఏదో ఒక విధంగా సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు,ఏపీఎం రవీందర్,టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఎండీ నయీమ్,మరియు సిపిడిఓ సూపర్వైజర్స్, మండల యూత్ నాయకులు :- నరేందర్ నాయక్, శుక్ల,చౌహ్లా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మోటివేషన్

## హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి








**సత్తుపల్లి/ఆగస్టు26(జర్నలిస్టు వార్త):** ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల మోటివేషన్ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భగా ఎంఎల్ఏ మట్టా రాగమయి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబ ఆర్థిక స్థితిగతులను మార్చగలిగే శక్తి కేవలం ఒక్క చదువుకి మాత్రమే వుంది, చదువుని స్థిరాస్తిగా భావించిన ప్రతి ఒక్కరూ కూడా ఉన్నత స్థానాలని అధిరోహిస్తారు.

22 సంవత్సరాలు తలదించుకొని కష్టపడి బతికితే, తరువాత 70 సంవత్సరాలు తలెత్తుకొని బతకవచ్చు అది కేవలం చదువుతో మాత్రమే సాధ్యం.నాకు ఒక ఫోబియా ఉంది ఏదైతే రాదని అంటారో అది చేసి చూపిస్తా, అది చేసిందాకా నా కళ్ళ నిండా నిద్రపోను,చదువుకి ఉండే విలువ ఈ ప్రపంచంలో దేనికి ఉండదు, మన దగ్గర నుంచి ఎవరైనా దోచుకోలేనిది చదువు మాత్రమే.ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు వ్యక్తిగతంగా మేము విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం, వాటిని మీరు సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన స్థానంలో మీరు ఉండాలి.

మీ చదువు మీ ఇంటి తో పాటు గ్రామం రాష్ట్రం దేశాన్ని మంచి పేరు తేవడానికి ఉపయోగపడుతుంది, అది చదువుతో కూడిన క్రమశిక్షణ ఉంటే మాత్రమే సాధ్యం. చదువు అంటే మార్కులు మాత్రమే కాదు, చదివిన ప్రతి పాయింట్లో సబ్జెక్ట్ నేర్చుకొని, నేర్చుకున్న సబ్జెక్ట్ ని అమల్లో ఉంచడమే నిజమైన జ్ఞానం.

15 సంవత్సరాల తర్వాత ఇదే ప్లేస్ కి మీరందరూ చీఫ్ గెస్ట్ గా రావాలనేది నా కోరిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్.మనిషికి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు చెయ్యాలి అనే సంకల్పం మనకుంటే సృష్టి అంతా మనకు సహకరిస్తుంది.

నేను గాని దయానంద్ గాని ఒక పేద కుటుంబంలో పుట్టి ఈనాడు ఈ స్థాయికి ఎదిగాము అని అంటే అది కేవలం నిబద్ధతతో కూడిన క్రమశిక్షణ పట్టుదల మాత్రమే.

మహిళలు ఏమీ చేయలేరు అనే పదాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి డిక్షనరీ లోనే ఆ పదం లేకుండా చేశా. ఒక మహిళ తలుచుకుంటే ఏదైనా చేస్తది అనేది ఈ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో నేను నిరూపించా.

ఒక మహిళవి నువ్వేం చేస్తావని నన్ను అవమానించి బాధపెట్టిన వారు నేడు నా అపాయింట్మెంట్ కోసం రోజులు తరబడి ఎదురుచూస్తున్నారు, ఇలాంటి కసి మీ అందరిలో కూడా రావాలి ఏది రాదు అంటారో అది చేసి చూపెట్టాలి సమాజానికి అప్పుడే మనకు నిజమైన గుర్తింపు ఉంటుంది.నలుగురు ముందు నుంచోని మాట్లాడలేని నేను,పట్టు వదలకుండా నిరంతర కృషితో సాయుధ పోరాటంలో ఈనాడు రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడే అవకాశం నాకు వచ్చింది. ఒక మహిళ ఎమ్మెల్యే ఏం చేస్తదని ఎదిరించిన వాళ్ళు ఈరోజు రాష్ట్రంలోనే మన నియోజకవర్గంలో నేను చేసే అభివృద్ధి చూసి ఇంట్లో దుప్పటి కప్పుకొని పడుకునే పరిస్థితిలో ఉన్నారు. ఇదే కదా ఎదుగుదల అంటే ఇలా మీరందరూ ఎదగాలి.విద్యార్థి దశలో మనం ఏది అనుకుంటే అది తప్పకుండా అవుతాం. ఆ దమ్ము విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఉంటుంది. నా పదో తరగతి హిందీలో 56 మార్కులు వచ్చాయి, ఎందుకు నాకు హిందీ రాదు అని పట్టుదలతో ఇంటర్మీడియట్లో సాంస్క్రిట్ కాకుండా హిందీ తీసుకొని మంచి మార్కులు సాధించా. అలాగే మీరందరూ కూడా ఎప్పుడూ ఎక్కడా రాదు అనే భావన పెట్టుకోవద్దు.నేను ఈరోజుకి కూడా చదువుకుంటూనే ఉంటాను, డాక్టర్ అంటేనే నిరంతర విద్యార్థి, 24 గంటలు సర్వీస్ చేసే హాస్పటల్ మాది, మీరు కూడా నిరంతర విద్యార్థులు లాగా ఉండే ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలి. మీరు మంచి స్థానంలో ఉంటే మీ తల్లిదండ్రులతో సమానంగా సంతోషించే వ్యక్తులకు మీ గురువులు. అలాంటి గురువులు మిమ్మల్ని ఒక దెబ్బ కొట్టిన తిట్టినా అది మీ మంచి భవిష్యత్తు కోసమే తప్ప మీ మీద కోపంతో కాదని మీరు గ్రహించాలి, అలా గ్రహించిన తల్లిదండ్రులు విద్యార్థులు మంచి స్థానంలో ఉంటారు.వారి పిల్లలతో మాట్లాడుకునే టైం కూడా లేకుండా, మీ భవిష్యత్తు కోసం ఆరాటపడే వాళ్లే గురువులు, అలాంటి గురువులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది, ప్రతి తల్లిదండ్రులు కూడా గురువుల కష్టాన్ని గుర్తించాలి.ఈరోజు మేము చదువుకొని డాక్టర్లు అయ్యి ప్రజలకు సేవ చేసాం కాబట్టే, ఆ సేవను గుర్తించిన మీ తల్లిదండ్రులు అందరు మాకు అవకాశాన్ని ఇచ్చారు, మాకు ఈ అవకాశం చదువు ద్వారానే వచ్చిందని ధైర్యంగా చెప్పగలిగే స్థితి ఈనాడు మాకు ఉంది. చెడు వ్యసనాలకి దూరంగా ఉండండి, మనీషి బతికుండగానే చంపేసేది చెడు వ్యసనాలు, చెడుకి ఎంత దూరంగా ఉంటే మీరు అంత మంచి స్థానంలో ఉంటారు.మనకు ఒక స్థాయి వచ్చేవరకు సెల్ ఫోన్ వాడొద్దు, విద్యార్థి జీవితాన్ని చిన్నాభిన్నం చేసేది సెల్ఫోనే, మంచికి మాత్రమే వాడాలి దేన్నైనా,ఏదైనా మనమే చేయగలము మనమే చేస్తాము, మనమే చేస్తున్నాము అనేది సమాజంలో నిరూపించాలి. ప్రతి ఒక్కరు కూడా వరల్డ్ ఫేమస్ అని భావించి ఆ విధంగానే మన ప్రవర్తన కానీ ప్రణాళిక గాని ఉండాలి.

మీరందరూ మంచి స్థానంలో ఉండాలని మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకి మాకు ఈ నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని, భవిష్యత్తులో మీ అందరి సేవలు ఈ ఈ దేశానికే ఉపయోగపడాలని, మీకు ఏ అవసరం వచ్చినా మీ తల్లిదండ్రులు లాగా మేము ఎప్పుడూ వెన్నంటూ ఉంటామని మీకు మాటిస్తూ మీ అందరికీ ఆల్ ది బెస్ట్ మీ అమ్మ రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి నీ పూజిద్దాం..

## పర్యావరణాన్ని కాపాడుదాం..- మాజీ ఎంఎల్ఏ సండ్ర



**సత్తుపల్లి/ఆగస్టు26(జర్నలిస్టు వార్త):** మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. వినాయక చవితి సందర్భంగా సత్తుపల్లి రింగ్ సెంటర్లో బిఆర్ఎస్ నాయకులు మాధురి మధు ఏర్పాటుచేసిన మట్టి విగ్రహాల ప్రతిమలను సండ్రవెంకటవీరయ్య చేతుల మీదుగా స్థానికులకు అందజేశారు. మట్టి వినాయకుల విగ్రహాలను వాడకం ద్వారా ప్లాస్టిక్ వినియోగం తగ్గి పోతుంది అని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్ తెరిస్సా జన్మదినోత్సవం







**తల్లాడ/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):**తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం మదర్ తెరిస్సా పుట్టినరోజు సందర్భంగా ఓ చిన్న పాపతో కేక్ కట్ చేయించి ఘనంగా వేడుక జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మాట్లాడే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని మదర్ తెరిసా ఎప్పుడు అంటుంటారు మనం అదేవిధంగా ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలని అదే ఆ మాతృమూర్తికి జన్మదిన వేడుక అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, ట్రెజరర్ అనిమోలుసర్వేశ్వరరావు, మాజీ సెక్రటరీ శీలం వెంకట రెడ్డి, మాజీ ట్రెజరర్ కటికి వెంకటేశ్వరరావు, దేవిశెట్టి వెంకటేశ్వరరావు (వెంకన్న), చిట్టెం నరసింహారావు, కేతేపల్లి భాస్కరరావు, మొదలగు వారు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం. పర్యావరణాన్ని రక్షిద్దాం.

## -బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుమన్ రెడ్డి.



**బయ్యారం/ఆగస్టు26 (జర్నలిస్ట్ వార్త):** వినాయక చవితి మన సంస్కృతిలో అత్యంత ఆనందదాయకమైన పండుగ. ప్రతి సంవత్సరం ఇది కోట్లాది మంది భక్తులను ఒకచోట చేర్చుతుందని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే మార్పు అవసరం అని బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ 100 శాతం మట్టి గణపతులను మాత్రమే పూజిద్దాం. పర్యావరణ హితమైన పద్ధతుల్లో ఉత్సవాలను జరుపుకుందామని సుమన్ రెడ్డి పిలుపునిచ్చారు.గణేశ్ చతుర్థి వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని అందరికీ సూచించారు.పండుగ సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని తెలిపారు. మట్టి విగ్రహాలు సహజసిద్ధంగా కరిగిపోతాయి కాబట్టి జల వనరులకు ఎటువంటి హానీ కలిగించవని వివరించారు.అదే సమయంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలు,వాటిపై ఉపయోగించే రసాయనిక రంగులు నీటిలో కరుగుతూ నదులు,చెరువులు,కాలువలు,బావులు వంటి నీటి వనరులను కలుషితం చేసే ప్రమాదం ఉందని సూచించారు.దీనివల్ల నీటి జీవవైవిధ్యం నాశనమయ్యే అవకాశం ఉందని,అలాగే మనుషుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు పడతాయని వివరించారు. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడబడటమే కాకుండా భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన జీవన వాతావరణాన్ని అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ పండుగను ఆధ్యాత్మికత,భక్తి,ఆనందంతో పాటు పర్యావరణహితం గానూ మార్చుకుందాం అని భక్తులకు పిలుపునిచ్చారు..ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని మాత్రమే పూజించాలని తెలిపారు.



# తల్లాడలో ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు




**తల్లాడ/ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):** గొప్ప మానవతావాది, ఆదర్శమూర్తి మదర్ థెరిస్సా జయంతి వేడుకలను తల్లాడలో ఘనంగా నిర్వహించారు. జర్నలిస్ట్ వార్త ఖమ్మం బ్యూరో నారపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు సీనియర్ జర్నలిస్ట్ ఎండి బహుదూర్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది అభాగ్యులను చేరదీసి వారిని ఆదుకున్న ఘనత మదర్ థెరిస్సాకే దక్కుతుందని తెలిపారు. ఆమె సమాజంలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గొర్ల బాబురావు, కాంపాటి రవి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య అంజి, గౌడ సంఘం నాయకులు రావుల గోపయ్య గౌడ్, శివ, రాచబంటి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షించుకుందాం

## -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 26(జర్నలిస్ట్ వార్త):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్టించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను స్వయంగా సిబ్బందికి పంపిణీ చేసిన ఆయన, రసాయనాలతో తయారయ్యే విగ్రహాలు నీటి వనరులను కాలుష్యం చేస్తాయని, పర్యావరణానికి ప్రమాదకరమని హెచ్చరించారు.రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే మనం మట్టి గణపతిని పూజించడం చాలా ముఖ్యం” అని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, ఏసీపీలు జితేందర్ రెడ్డి, వెంకటేష్, నాగయ్య, సురేంద్ర, ఆర్ఐలు సతీష్, శ్రీధర్, స్వర్జన్ రాజు, ఆర్ఎస్ఐ శ్రవణ్తో పాటు పరిపాలన విభాగం సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు

# క్యాతం పెల్లి గ్రామంలో పెన్షన్ దార్ల సమావేశం

**హనుమకొండ, బ్యూరో/ ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):**
ధర్మసాగర్ మండలం క్యాతం పెల్లి గ్రామంలో మంగళవారం చేయూత పెన్షన్ దార్ల గ్రామ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. మండల నాయకుడు కురసం పెల్లి కొమురయ్య మాదిగ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా హాజరైన ఎం.ఆర్.పి.ఎస్. హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ, ఎం.ఎస్.పి. జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్‌ను ఆరు వేల, వృద్ధులు, వితంతువులకు కనీసం నాలుగు వేల, తీవ్రమైన రోగులకు పదిహేను వేల రూపాయలు ఇవ్వాలని కోరారు.



డిసెంబరులో పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయకపోవడం ద్రోహమని మండిపడ్డారు. ఇరవై నెలలుగా వెయ్యి కోట్ల చొప్పున ఇరవై వేల కోట్ల రూపాయలను మళ్లించడం పేదలకు చేసిన పెద్ద ద్రోహమని విమర్శించారు. పెన్షన్ సమస్యపై ప్రతిపక్ష పార్టీలు కూడా మౌనం వహించడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రజల గోసను పక్కనబెట్టే విధానం సరికాదని వారు తీవ్రంగా విమర్శించారు.సెప్టెంబర్ తొమ్మిదున సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో లక్షలాది పెన్షన్దారులతో మహాగర్జన సభ నిర్వహించి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సాధించినట్లే తెలంగాణలోనూ పెన్షన్ పెంపు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. జిల్లా ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, గంగారపు వెంకటస్వామి, చేయూత పెన్షన్ ధరల కమిటీ అధ్యక్షుడు కళ్ళపల్లి ఐలయ్య, ఉపాధ్యక్షులు గంగారపు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్ర సాయిలు, కార్యదర్శి మొగిలిచర్ల మల్లయ్య, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వరంగల్ రైతుల గళం వినిపించదా?

## యూరియా కొరతతో ఆవేదనలో రైతులు

**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 26(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ ఉమ్మడి జిల్లాలోని రైతు రోజు ఎరువుల కోసం క్యూలో నిలబడాల్సిన పరిస్థితి. పంట పెరుగుదల దశలోకి చేరింది, వానాకాలం రైతు కష్టానికి పంట మొలకెత్తింది. కానీ పంటకు ఆహారం అయ్యే యూరియా ఎరువు మాత్రం దొరకడం లేదు. ఎరువుల కొరత వల్ల మొలకలు పసుపు పచ్చగా మారి క్రమంగా ఎండిపోతున్నాయి. రైతు హృదయం బాధతో కొట్టుకుంటోంది. పంటను కాపాడుకోవాలంటే యూరియా తప్పనిసరి. కానీ అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వాల అలక్ష్యం వల్ల రైతు నష్టపోతున్నాడు.మా చెమట వృథా కాకుండా ఎరువు ఇవ్వండి. మా పంటను కాపాడండి" అని వరంగల్ రైతులు గళం వినిపిస్తున్నారు. కానీ ఆ గళం ఎవరి చెవిలో పడటం లేదు. రైతు కష్టం, రైతు రోదన రాజకీయ నాయకులకు ఓటు వేసే సమయానికే గుర్తుకొస్తుందే తప్ప, మిగతా కాలంలో నిర్లక్ష్యమే.



కేంద్రం, రాష్ట్రం ఒకరిపై ఒకరు నెపం వేసుకోవడం మానేసి వెంటనే చర్యలు తీసుకోవాలి. రైతు జీవితం అంటే పంట. పంట లేకుంటే రైతు జీవితం ఎండిపోతుంది. ఇది కేవలం రైతు సమస్య కాదు %-% అన్నదాత సమస్య, అంటే ప్రజల సమస్య. రైతుల గళాన్ని ప్రభుత్వాలు వినాలని, వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాము.లేకపోతే ఉద్యమాలు మళ్ళీ చెలరేగి, ప్రభుత్వం ప్రభుత్వ అధికారులను కదిలించే పరిస్థితులు వస్తాయని రైతులు హెచ్చరిస్తున్నారు


# జిల్లా కలెక్టర్ పై వస్తున్న ఆరోపణలు ఖండించండి

## జిల్లా పౌర సంబంధాల అధికారి

**మహబూబాబాద్ భ్యూరో/ ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):**
జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, సోమవారం వివిధ సామాజిక మాధ్యమాలలో తొక్కిసలాటలో గాయపడిన వృద్ధ రైతు అజ్మీరా లక్యా సన్నాఫ్ గోలియా,సంఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అని కలెక్టర్ పై కేసు నమోదని, సదరు రైతు గాయపడ్డారని గౌరవ కమిషన్ కేసు నమోదు చేసి కలెక్టర్ పై సీరియస్ గా ఉందని తప్పుడు ప్రచారము వైరలు అవుతుండటంపై జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్ ఖండించారు.ఈ సందర్భంగా మీడియా కు ఒక ప్రకటనలో వాస్తవాలను వివరించారు.ఈ సందర్భంగా రైతు యూరియా తీసుకునే క్రమంలో అక్కడ ఎలాంటి తొక్కిసలాట జరగలేదు. అజ్మీరా లక్య సన్నాఫ్ గోలియా . గ్రామం మల్లమ్మ కుంట తండా. సదరు రైతుకు రెండు ఎకరాల పది గంటల భూమి చిలంచర్ల గ్రామంలో ,మర్రి పెడ మండలం లో ఉన్నది.రైతు వరి పొలము వేయడము జరిగింది. రైతు మరిపెడ మండలంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం నుండి యూరియాను తీసుకునే క్రమంలో ఎలాంటి తొక్కిసాలాటలు గాని జరగలేదు.సదరు రైతుకు ఇదివరకే అనారోగ్యంతో ఉన్నందున తనకు తానుగా తూలి కింద పడిపోవడం జరిగింది. యూరియా పంపిణీ కేంద్రము దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో స్పష్టంగా రైతే తూలి పడడం కనిపిస్తుంది. అతనిని అక్కడ నెట్టివేయడం గాని, తొక్కిసలాటలు గాని జరగలేదు. అక్కడ జరిగిన వాస్తవ దృశ్యాలను దీని వెంట జత చేయడం జరుగుతున్నది.లక్య భార్య శ్రీమతి అజ్మీర విజయ, (వీరన్న మాజీ సర్పంచ్) ప్రమీల, జామ్లా, వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో తన భర్తకు గత మూడు సంవత్సరముల నుండి కుడి చేయి కుడికాలు పక్షవాతంతో బాధపడుతున్నాడని, యూరియా తీసుకున్న తర్వాత మెట్లు దిగే క్రమంలో చేయి కర్ర జారి పడిపోవడం జరిగిందన్నారు, అది గమనించిన డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తీసుకువెళ్లడం జరిగిందని, తెలియజేయడం జరిగింది, కొంతమంది ఉద్దేశపూర్వకంగా వివిధ సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వార్త పూర్తిగా అవాస్తమని , నిరాధారమైనవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా యంత్రాంగం, వ్యవసాయ శాఖ అధికారులు రైతుల సంక్షేమం కోసం వచ్చే యూరియాను ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని రైతులు ఎలాంటి ఆందోళనలు చెందవద్దన్నారు, వదంతులు నమ్మవద్దని, ప్రత్యేక అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతుల యొక్క వివరాలు సేకరించి ఎలాంటి అక్రమాలు ఇబ్బందులకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో యూరియా పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారని ఆమె తెలిపారు,రానున్న రోజుల్లో కూడా వచ్చే యూరియాను రైతులకు పంపిణీ చేయుటకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు,సహకరించవలసిందిగా ఆమె కోరారు.

# వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహనా అవసరం

**హనుమకొండ/ ఆగస్టు 26(జర్నలిస్ట్ వార్త):**
వర్షాకాలంలో దోమలు, ఈగలు, కలుషితమైన ఆహారం, నీటి ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి. వీటిలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, హెపటైటిస్, కలరా, జలుబు, ఫ్లూ వంటివి ప్రధానమైనవి. ఈ వ్యాధులు రాకుండా జాగ్రత్తపడటానికి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, కలుషితం కాని ఆహారం తీసుకోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, దోమల నుంచి రక్షణ పొందడం అవసరం.




**ప్రధాన వ్యాధులు,వాటి కారణాలు**

**దోమల ద్వారా వచ్చే వ్యాధులు:**
డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటివి దోమల వల్ల వ్యాపిస్తాయి.

**నీరు, ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు:**
కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం వల్ల టైఫాయిడ్, హెపటైటిస్ ఏ, ఇ, కలరా వంటి వ్యాధులు వస్తాయి.

**శ్వాసకోశ వ్యాధులు:**
జలుబు, దగ్గు, ఫ్లూ వంటివి వాతావరణ మార్పులు, ఇంట్లో జనసమ్మర్దం వల్ల వ్యాపిస్తాయి.

**ఇతర వ్యాధులు:**
స్కిన్ ఫ్లూ, చర్మ వ్యాధులు, అలర్జీలు వంటివి కూడా ఈ కాలంలో ఎక్కువవుతాయి.

వ్యాధుల నివారణకు సూచనలు

**పరిశుభ్రత:**
చేతులు తరచుగా సబ్బుతో శుభ్రం చేసుకోవాలి.

**ఆహారం %&% నీరు:**
బాగా కాచిన నీటిని తాగాలి. శుభ్రమైన, వండిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి.

**దోమల నియంత్రణ:**
ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. దోమతెరలు, దోమల నివారణ మందులు ఉపయోగించాలి.

**వ్యక్తిగత జాగ్రత్తలు:**
జ్వరం, జలుబు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరింత జాగ్రత్తగా ఉండాలి.

**పర్యావరణం:**
ఇంటి లోపల, వెలుపల పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కీటకాల వ్యాప్తిని తగ్గించవచ్చు.

# రోజువారి సమస్యల పరిష్కారం చూపే దిశగా బోధన ఉండాలి



**హనుమకొండ, బ్యూరో/ ఆగస్టు26 ధర్మసాగర్(జర్నలిస్ట్ వార్త):**



ధర్మసాగర్ మండల స్థాయి ఉపాధ్యాయుల టీచింగ్%-%లెర్నింగ్ మెటీరియల్ మేళా మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది.మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దాన్ అధ్యక్షతన ఈ మేళాను మండల తహసీల్దార్ సదానందం ప్రారంభించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలు విద్యార్థుల జీవితానికి దోహదం చేసేలా ఉండాలని ఆయన సూచించారు. పాఠ్యాంశాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా జీవన విద్యనందించాలని అన్నారు.మేళాలో ధర్మసాగర్ మండలంలోని 26 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాల్లో వారు సృజనాత్మక కృత్యాలను ప్రదర్శించారు. డైట్ విశ్రాంత అధ్యాపకులు సోమయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రమాదేవి, సుమన్లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.ప్రతిభావంతంగా నిలిచిన 10 కృత్యాలను జిల్లా స్థాయి మేళాకు ఎంపిక చేశారు. కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు ధర్మ ప్రకాష్, ఉపాధ్యాయుడు మురళి సమన్వయం చేశారు. చివరగా ఉపాధ్యాయులందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు.

# యూరియా లేక పంటలు ఎదుగుదల లేదు: రైతుల ఆవేదన



**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 26(జర్నలిస్ట్ వార్త):**
ధర్మసాగర్ మండలంలోని 19 గ్రామాల రైతులు యూరియా కొరతతో తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు పెరుగుదల దశలో ఉండగా ఎరువులు అందకపోవడంతో పచ్చని పొలాలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వడ్లు, పత్తి, మక్కజొన్న పంటలకు తక్షణం యూరియా అందకపోతే మా చెమటలన్నీ వృథా అవుతాయి. ప్రభుత్వం ఎప్పటికి మాకు సరఫరా చేస్తుందో తెలియని పరిస్థితి. రోజూ ఎరువుల కోసం చుట్టూ తిరుగుతున్నాం, కానీ లభించడం లేదు" అని రైతులు వాపోయారు.మధ్యవర్తులు, నల్లబజారు దందా కారణంగానే ఈ సమస్య తీవ్రరూపం దాల్చిందని మండలంలోని పలువురు రైతులు ఆరోపించారు."ప్రభుత్వం నిజంగా రైతుల పక్షాన ఉంటే రేషన్ సరఫరా విధానంలా ప్రతి గ్రామంలో ప్రత్యేక కేంద్రాల ద్వారా యూరియాను పంపిణీ చేయాలి. లేకపోతే రైతులు ఆందోళనకు దిగక తప్పదు" అని రైతులు స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు లేనియెడల ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## వినాయక చవితి పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి.

**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.**



**బయ్యారం/ఆగస్టు26 (జర్నలిస్ట్ వార్త):**
నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్. ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకుందామని,పర్యావరణ పరిరక్షణకు అందరం కలిసి చర్యలు తీసుకుందాం అని పిలుపునిచ్చారు.. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి అని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజల సకల విఘ్నలు తొలగిపోవాలని అందరికీ శుభం కలగాలని మనసారా కోరుకుంటున్నాను.గ్రామాలలో యువత కూడా నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కాకుండా కలిసిమెలిసి సోదర భావంతో నిర్వహించుకోవాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తెలియజేశారు.వినాయకుని నిమజ్జనం రోజు చెరువు వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తొందరపడవద్దని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ భక్తులను కోరారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం మట్టి గణపతులనే పూజిద్దాం




**వర్ధన్నపేట/ఆగస్టు 26(జర్నలిస్ట్ వార్త):**
పర్యావరణాన్ని పరిరక్షిద్దాం మట్టి గణపతులనే పూజిద్దాం మని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. మంగళవారంపర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతుల విగ్రహాలను వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ ఉచితంగా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. పర్యావరణాన్ని రక్షించుకోవాలని లక్ష్యంతో స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశామన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షిస్తూ భక్తులు యువతి యువకులు ఉత్సాహవంతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి మట్టి గణపతి పూజించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు మట్టి వినాయక విగ్రహాలు అందుబాటులో ఉన్నాయని ఎవరికైనా కావాలంటే వారు క్యాంప్ కార్యాలయానికి వచ్చి తీసుకోగలరని విజ్ఞప్తి చేశారు.



# ప్రకృతి ప్రేమే...
# వినాయక పూజ !

**భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి**
**నవరాత్రి ఉత్సవాల పరమార్థమే వేరు**
**గణపతికి అనేకచోట్ల ప్రత్యేక ఆలయాలు**
**కాణిపాకంలో వరసిద్ధి వినాయకుడు**

**నేడు వినాయక చవితి పర్వదినం**



హైదరాబాద్ ఆగస్టు26(జర్నలిస్ట్ వార్త):

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

-------------
----------

## భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి

ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు మనం వినాయకచవితి పండుగని జరుపుకుంటాము. గణపతిని పూజించకుండా ఎలాంటి శుభ కార్యమూ తలపెట్టం. ఎందుకంటే, ఆయన కృపాకటాక్షాలతో సకల కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని శాస్త్రవచనం. ఏ పండగ రోజు లేని భక్తి శ్రద్ధలు వినయక చవితి రోజు ప్రదర్శిస్తారు. వినాయకుడికి కోపం రావద్దన్న స్పృహ చిన్నతనం నుంచే మన పెద్దలు అలవాటు చేశారు. అందుకే వినాయకచతుర్థి రోజు అందరూ ప్రాతకాలానే లేచి అభ్యంగన స్నానమాచరించి పట్టుబట్టలు లేదా శుభ్రమైన వస్త్రాలు ధరించి వినాయక పూజకు సిద్ధం అవుతారు. భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచోట్ల రానురాను మరుగున పడుతోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినాయకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జనం చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువులోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూరుతుంది. పత్రిలోని ఔషధ గుణాలలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింపజేస్తాయి. ఆ నీటిని తాగినప్పుడు అనారోగ్యాలు కలగవు. తొమ్మిదిరోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుందని నమ్మటం మూఢనమ్మకం కాదు! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది. వినాయకుని ఆరాధనలో ఆధ్యాత్మిక రహస్యాలు ఎన్నో ఉన్నాయని చెప్పేందుకు ఓ గొప్ప ఉదాహరణ ఆయన అవతారాలు. ముద్గల పురాణం ప్రకారం వినాయకుడు ఎనిమిది అవతారాలను ధరించాడు. వక్రతుండుడు; ఏకదంతుడు; మహోదరుడు; లంబోదరుడు; గజాననుడు; . వికటుడు; విఘ్నరాజు; . ధూమ్ర పర్ణుడు. ఈ పూజా సామాగ్రినంతా సిద్ధం చేసుకొని, మండపాన్ని ఏర్పరచి మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఆవాహన చేసి, శాస్తోక్తంగా పూజలు నిర్వహిస్తారు. స్వామికి ఇష్టమైన కుడుములు, అపూపములు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పాయసం, పానకం, వడపప్పు మొదలైన నైవేద్యాలు సమర్పించి, వ్రతకథను చదువుకొని, కథాక్షతలని శిరస్సున ధరించి, బ్రాహ్మణులను సత్కరించి, ఆనందంతో అందరు కలసి ప్రసాదాలని స్వీకరించి, గణేశ భజనలతో, కీర్తనలతో, పురాణశ్రవణంతో ఆయన మీదే మనసు లగ్నం చేసి, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకుంటాము. వినాయక చవితి సందర్భంగా ఈ పండుగ ప్రాధాన్యతను, వినాయకుని విశిష్టతను ఏటా ఆచరిస్తుంటాం.

-------

## గణపతికి అనేకచోట్ల ప్రత్యేక ఆలయాలు

వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు కనుక ఆయనకే తొలిపూజ చేయడ ఆచారంగా వస్తోంది. విఘ్నేశ్వరుడు ప్రమథగణాలకు అధిపతి గనుక గణపతి అంటారు. అనేక పేర్లతో అలరారుతున్న గణనాధుడికి ప్రపంచ్యాప్తంగా పూజలు నిర్వహించడం హైందవ సంప్రదాయంలో భాగంగా మారింది. వినాయకుడికి ఎన్నో నామాలు ఉన్నట్లే, ఎన్నో రూపాలు కూడా ఉన్నాయి. వినాయకుడి కథ, వినాయక చవితి పూజావిధానం దాదాపు అందరికీ తెలిసినదే. వివిధ రూపాల్లో కొలువువుదీరే వినాయకుడికి ప్రత్యేక ఆలయాలు కూడా ఉన్నాయి. వరసిద్ధి వినాయక ఆలయం చిత్తూరు జిల్లా కాణిపాకం గ్రామంలో ఉంది. వరసిద్ధి వినాయకుడు ఇక్కడ స్వయంభువుగా వెలిశాడు. ఈ ఆలయంలో వినాయకుని విగ్రహం నేటికీ బావిలోనే కనిపిస్తుంది. ఈ ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు తమకు ఇష్టమైన పదార్థాన్ని స్వామివారికి వదిలిపెడితే కోరికలు తీరుతాయని నమ్మకం. అలాగే, కాణిపాకం వినాయకుడు సత్య ప్రమాణాల వినాయకుడిగా కూడా ప్రసిద్ధుడు. ఇక్కడ వినాయకుని ఎదుట ప్రమాణం చేసిన వారు సత్యమే పలకాలని, అసత్యం పలికిన వారికి అనర్థాలు తప్పవని కూడా భక్తులు నమ్ముతారు. సికింద్రాబాద్‌లో గణేశ్ ఆలయం ప్రసిద్ధి చెందింది. హైదరాబాద్‌లో అలా నాలుగైదు ఆలయాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇకపోతే మహారాష్ట్రలోని ముంబైలో వరసిద్ధి వినాయకుడు కూడా బాగా ప్రసిద్ధి. ఇక్కడ వ్యాపారవేత్తలు తమారాధ్య దైవంగా కొలుస్తారు. కేరళలోని మధుర మహాగణపతి ఆలయం ఒకప్పుడు శివాలయం. పరమశివుడు మదరనాథేశ్వరునిగా ఇక్కడ వెలశాడు. స్వయంభువుగా వెలసిన శివలింగానికి తుళురాజులు ఆలయం నిర్మించారు. మదరు అనే వృద్ధురాలు ఈ శివలింగాన్ని కనుగొనడంతో ఆమె పేరిట ఇక్కడి శివుడు మదరనాథేశ్వరునిగా ప్రసిద్ధి పొందాడని ప్రతీతి. మైసూరు రాజ్యాన్ని పరిపాలించిన టిప్పు సుల్తాను చాలా ఆలయాలపై దాడులు చేసినట్లుగానే ఈ ఆలయంపైనా దాడి చేయడానికి వచ్చాడని చెబుతారు. మూషిక వాహనుడైన వినాయకుడు నెమలి వాహనంపై కనిపించే అరుదైన ఆలయం ఇది. అందుకే ఇక్కడ వెలసిన వినాయకుడు మయూరేశ్వరుడిగా ప్రసిద్ధి చెందాడు. స్థానికులు 'మోరేశ్వర్' అని కూడా అంటారు. మయూరేశ్వరుడు వెలసినందున ఈ క్షేత్రానికి 'మోర్గాంవ్' అనే పేరు వచ్చింది. ఇది మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఉంది. మహారాష్ట్రలో ప్రాచీన వినాయక క్షేత్రాలు ఎనిమిది ఉన్నాయి. వీటిని అష్ట వినాయక క్షేత్రాలని అంటారు. అష్ట వినాయక క్షేత్రాలకు తీర్థయాత్రగా వెళ్లేవారు మోర్గాంవ్‌లోని మయూరేశ్వరుడి దర్శనంతో యాత్రను ప్రారంభించడం ఆనవాయితీ. ఇకపోతే రాజస్థాన్‌లోని రణ్‌థాంబోర్ కోటలో ఉన్న ఈ ఆలయంలోని వినాయకుడిని 'ప్రథమ గణేశ' అని కూడా అంటారు. దేశంలో ఇదే మొట్టమొదటి వినాయక ఆలయంగా భావిస్తారు. ఈ ఆలయంలో వెలసిన త్రినేత్ర గణేశ విగ్రహం దాదాపు ఆరున్నర వేల ఏళ్ల కిందటిదని అంచనా. రుక్మిణీ కృష్ణుల వివాహం జరిగినప్పుడు వారు తొలి ఆహ్వాన పత్రికను ఇక్కడి ప్రథమ గణేశునికే పంపారని స్థలపురాణ కథనం. అప్పట్లో రణ్‌థాంబోర్ కోటపై అల్లాఉద్దీన్ ఖిల్జీ దాడి చేశాడు. మధ్యప్రదేశ్‌లోని పురాతన నగరమైన ఉజ్జయినిలో వెలసిన గణపతి ఆలయం ఇది. శైవక్షేత్రంగా, శక్తిపీఠంగా పేరుపొందిన ఉజ్జయినిలో వెలసిన ఈ గణపతి భక్తుల చింతలను తీర్చుతాడని, అందుకే ఇక్కడి గణపతిని చింతాహరణ గణపతి అని, చింతామణి గణపతి అని కూడా అంటారు. ఈ ఆలయంలోని గణపతి స్వయంభువుగా వెలిశాడు. వృద్ధి, సిద్ధి సమేతంగా భక్తులకు దర్శనమిస్తాడు. ఉజ్జయినిలోని మహాకాలేశ్వ రుడిని, మహాకాళిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మహాకాళేశ్వర ఆలయానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతామన్ గణపతి ఆలయాన్ని కూడా తప్పనిసరిగా దర్శించుకుంటారు. పాండిచ్చేరిలో ఉన్న గణేశాలయం కూడా బాగా ప్రసిద్ధి చెందిందినదే. ఇక్కడ ని÷-య పూజలు జరుపుతుంటారు.



